## కామెడీ కథ

# ఇంటర్నెట్ పెళ్ళి

న్యూయార్క్ సిటీ.

శనివారం... సమయం రాత్రి 11 గంటలు.

సూర్యునికి ధీటుగా వెలుగులు విరజిమ్ముతున్న విద్యుత్ కాంతులతో నగరం మెరిసిపోతోంది. షాపింగ్‌లు, జనసంచారం, పట్టపగలును తలపింప చేస్తున్నాయి. అందుకే న్యూయార్క్‌ను 'ది సిటీ నెవర్ స్లీప్స్' అన్నారు. ఆడెమ్ స్ట్రీట్‌లోని ఏంజెల్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెంబర్ ట్వంటీ టూలో వీకెండ్ పార్టీ జోరుగా సాగుతోంది. అక్కడున్న వాళ్లంతా మోర్గాన్ స్టాన్లీ ఆఫీస్‌లో పనిచేసే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు. పైగా ఆంధ్రులు.

''ఒరేయ్ సత్యం! ఇండియాకెళ్తానన్నావ్ టికెట్ కన్‌ఫం అయిందా?'' అడిగాడు సుబ్బారావు రాయల్ సెల్యూట్ స్కాచ్‌లో ఐస్‌క్యూబ్స్ వేసుకుంటూ.

''ఏరా సడెన్‌గా ఇండియా ప్రోగ్రాం పెట్టావ్? అమ్మానాన్న గుర్తుకొచ్చారా?'' అన్నాడు సోమశేఖర్ చికెన్‌ముక్క నములుతూ.

''అదేం లేదురా సంవత్సరం నుంచి పెళ్లిచేసుకోమని మా అమ్మానాన్నలు ఒకటే పోరు! ఆలస్యమైతే ఏ అమెరికా అమ్మాయినో పెళ్లి చేసేసుకుంటానేమోనని వాళ్ల భయం. ఈమధ్య ఒక అమ్మాయిని చూశారు. చాలా సంప్రదాయబద్ధంగా ఉంది. మా వాళ్లకు తెగ నచ్చేసింది. ఎమ్.బి.ఎ. చదివిందట. ఆ అమ్మాయి ఫోటోను నాకు పంపారు. నాకు కూడా ఆ అమ్మాయి బాగా నచ్చింది. నా ఫొటోను చూసి ఆ అమ్మాయి మురిసిపోయిందని మావాళ్ల ఉవాచ. ఇక ఫార్మల్‌గా పెళ్లి చూపులు చూసి, తాళి కట్టడమే తరువాయి'' అన్నాడు సత్యం ముసిముసి నవ్వులు నవ్వుతూ.

''కంగ్రాట్యులేషన్స్'' అని గట్టిగా అరిచారు అక్కడున్న నలుగురూ చేతిలోని గ్లాసుల్ని పైకెత్తి.

''వెరీగుడ్ సత్యం! తొందర్లో ఓ ఇంటివాడివైపోతావన్నమాట. ఎటొచ్చీ మన బ్యాచ్‌లో ఇక పెళ్లి కావలసినవాడు సుబ్బారావే'' అన్నాడు ద్వారకనాథ్.

''ఏం సుబ్బారావ్! ఇంకెందుకాలస్యం! నువ్వెప్పుడు ఇండియాకు ప్రయాణం'' అడిగాడు శీను.

''పోరా! ఈ పాత చింతకాయ పచ్చడి నాకు నచ్చదు. ఈ హైటెక్ యుగంలో కూడా పెళ్లిచూపులు, సంప్రదాయాలు ఎవరికి కావాలి? నాన్సెన్స్! నేను పెళ్లంటూ చేసుకుంటే కొత్త ట్రెండ్ సృష్టిస్తా''

''ఎలారోయ్!'' అని ప్రశ్నించాడు ద్వారకనాథ్.

''ఏముంది గతంలో ఎందరో పెళ్లిళ్లను ఒక్కో తరహాలో చేసుకుని రికార్డు సృష్టించారు. కొంత మంది సముద్రంలో, ఆకాశంలో, ఎత్తయిన పర్వతాల్లో పెళ్లిళ్లు చేసుకోలేదా? అలాగే నేను కూడా కొత్త తరహాలో పెళ్లి చేసుకుంటా''

''కొంపదీసి ఏ మంటల మధ్యో చేసుకుంటాను అనవు గదా! వీడికి కిక్ బాగా ఎక్కినట్లుంది'' అన్నాడు సోమశేఖర్.

''నో... నో... ఐయాం ఇన్ కంట్రోల్! కావాలంటే నేను ఇంత వరకు ఎవరూ చేసుకోని విధంగా ఇంటర్నెట్ ద్వారా పెళ్లి చేసుకోగలను''

''నీ మొహం అది అయ్యేదా? పొయ్యేదా?'' అన్నాడు సత్యం.

''ఛాలెంజ్! కావాలంటే నీకన్నా ముందే పెళ్లి చేసుకుని చూపిస్తా'' అన్నాడు సవాలు విసురుతూ.

''ఆ... చేసుకుంటావ్! ఏ అప్పలమ్మనో'' అన్నాడు ద్వారకనాథ్.

''మీరే చూస్తారుగా! నేను చేసుకోబోయే అమ్మాయి తెల్లగా, ఎత్తుగా, మోడర్న్‌గా వుండి తీరుతుంది'' అన్నాడు ఆవేశంతో- నల్లగా పొట్టిగా లావుగా చిన్నసైజు పర్వతంలా వుండే సుబ్బారావు గ్లాసులోని స్కాచ్‌ను గటగటా తాగేస్తూ.

అంతా ఆశ్చర్యంగా నోళ్లు వెళ్లబెట్టారు.

సుబ్బారావు పార్టీ ముగించుకుని తన ఫ్లాట్‌కొచ్చి నిద్రకుపక్రమించాడు. సుబ్బారావు మందుకొట్టినా నిద్రపట్టలేదు. తను చేసిన ఛాలెంజ్ పదే పదే గుర్తుకొస్తోంది. వెంటనే ఇంటర్నెట్ పెళ్లికి శ్రీకారం చుట్టాలనుకున్నాడు. దీనికి ఇండియాలో ఎవరి సహాయమైనా తీసుకోవాలి. ఎలా ఎవరు చేస్తారు?

జుట్టు పీక్కున్నాడు.

అటూ ఇటూ దొర్లాడు.

వెంటనే తళుక్కుమని ఇండియాలో ఉండే తన క్లాస్‌మేట్ అనిల్ గుర్తుకొచ్చాడు.

సుబ్బారావు, అనిల్ బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారు.

'హమ్మయ్య! అనిల్‌గాడు ఇప్పుడు అక్కడే టి.సి.ఎస్.లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడుగా, వాడైతే నా ఇంటర్నెట్ పెళ్లికి బాగా సహకరించగలడు. ఇ-మెయిల్ అడ్రసు కూడా ఉంది'- అని అనుకుంటూ వెంటనే పడకమీది నుంచి లేచి తన లాప్‌టాప్‌ను తీసుకుని అనిల్‌కు ఇ-మెయిల్ యిచ్చి నిశ్చింతగా పడుకుని నిద్రపోయాడు సుబ్బారావు.

★ ★ ★

బెంగుళూరులోని టి.సి.ఎస్. ఆఫీసు నుంచి ఇంటికెళ్లే ముందు అనిల్ ఇ-మెయిల్స్ చెక్ చేసుకుంటుండగా సుబ్బారావు ఇచ్చిన ఇ-మెయిల్ ప్రత్యక్షమైంది.

'అబ్బ! ఎన్నాళ్లకీ వెధవకి గుర్తుకొచ్చాను' అనుకుంటూ మెయిల్ అంతా చదివి నిర్ఘాంతపోయాడు అనిల్.

వీడికింకా బడాయి పోలేదు. అన్నీ గొప్పలకు పోతాడు. చతికిలపడుతుంటాడు వెధవ. వీడి గొంతెమ్మ కోర్కెలను ఎలా తీర్చాలి? ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే విస్తుపోవడమే కాదు, నవ్వుతారు. ఇప్పుడెలా చేయాలి... అనుకుంటూ ఆలోచనలో మునిగిపోయాడు అనిల్.

ఇంజనీరింగ్ చదివి పెళ్లికాకుండా వున్న తన చెల్లి వెంకట లక్ష్మి చటుక్కున గుర్తొచ్చింది.

'నీ పెళ్లయిపోయిందిరా సుబ్బారావు' అంటూ హుషారుగా కంప్యూటర్ ముందు నుంచి పైకి లేచాడు అనిల్.

★ ★ ★

''ఏంటోరా అబ్బాయ్! ఈ ఇంటర్నెట్ పెళ్ళిళ్ళు నాకేమీ నచ్చలేదు. మీ నాన్నే బతికుంటే దీనికి ఒప్పుకునే వారేకాదు. అయినా నీ యిష్టం'' అంది అనిల్ అమ్మ దిగాలుగా.

''నువ్వేం దిగులుపడకమ్మా! వెంకటలక్ష్మి పెళ్ళి బాధ్యత నాది. అలాగని దాని గొంతు



కొయ్యదు కదా? ఎంతైనా అది నా చెల్లె దాని బాగోగులు నాకు వదిలెయ్. సుబ్బారావు గురించి నాకు బాగా తెలుసు. వాడొట్టి బోళా మనిషి. భయస్థుడు. స్నేహితులంటే ప్రాణమిస్తాడు. వాడికి కొత్త ఫ్రెండ్స్ సృష్టించడమంటే అదో సరదా. వెంకటలక్ష్మిని పువ్వుల్లో పెట్టి చూసుకుంటాడంటే నమ్ము'' అని తల్లికి ధైర్యం చెప్పి ఇంట్లోని కంప్యూటర్ గదిలోకెళ్లాడు అనిల్.

'వెంకటలక్ష్మి! నీ ఫొటో ఒకటి ఇటివ్వవే'' అని కేకేశాడు అనిల్.

''ఏంటో అన్నయ్యా! నాక్కూడా భయంగానే ఉంది'' అని నసుగుతూ తన ఫొటోని తెచ్చిచ్చింది వెంకటలక్ష్మి.

''నువ్వూరుకోవే! వాడు వానపాములాంటోడు. నీ చేతిలో పడి వాడేమవుతాడోనని నా బెంగ'' అన్నాడు అనిల్ ముసిముసి నవ్వులతో.

''అమ్మా! చూడే అన్నయ్య ఏడిపిస్తున్నాడు'' అంటూ సిగ్గుపడి తన గదిలోకి వెళ్లి తలుపేసుకుంది వెంకటలక్ష్మి.

డా. పేటశ్రీ

అనిల్ గొప్ప గ్రాఫిక్ డిజైనర్. రెండ్రోజులు ఆఫీసుకు సెలవుపెట్టి తన చెల్లి ఫొటోని స్కాన్ చేసి సుబ్బారావు కోరుకున్న విధంగా మలిచాడు. ఇ-మెయిల్‌లో వెంకటలక్ష్మి ఫొటోని సుబ్బారావుకు పంపాడు.

జీన్స్ పాంట్, షార్ట్‌టాప్‌లో ఫెయిర్‌గా, మోడర్న్‌గా వున్న వెంకటలక్ష్మిని చూసి తెగ నచ్చేసి సిగ్గుతో అష్టవంకరలు తిరిగిపోయాడు సుబ్బారావు. అయితే అమ్మాయి పేరు మాత్రం నచ్చలేదు.

'పేరు కాస్త నాటుగా వుందేమో... ఆ... ఏముందిలే! చదువు, అందం, పేరు అన్నీ బాగుండాలంటే కుదరదు. పేరెలా వుంటే ఏముంది? కావాలంటే పేరు మార్చేసుకోవచ్చు. లేదా వెంకీ డార్లింగ్ అని పిలుచుకోవచ్చు' అని తనను తాను సమాధానపరచుకుని ఓకే చెప్పేశాడు సుబ్బారావు.

ఇంటర్నెట్ పెళ్లికి ఇండియాలో చట్టం ఒప్పుకోదని తెలిసి న్యూయార్క్‌లోని న్యాయవాదుల్ని కలిశాడు సుబ్బారావు. న్యాయవాదుల సలహాతో అక్కడి గవర్నమెంట్ నుంచి పర్మిషన్ సంపాదించాడు. ఓ మంచి ముహూర్తంలో ఇంటర్నెట్ పెళ్లికి సిద్ధమయ్యాడు. న్యూయార్క్‌లో ఓ హోటల్ ఫంక్షన్ హాల్‌లో సుబ్బారావు, అతని మిత్రబృందం అలాగే బెంగుళూరులో వెంకటలక్ష్మి బంధువర్గం చేరారు. రెండు వైపులా కంప్యూటర్లు, వాటిపైన వెబ్ కెమెరాలు. యాహూ మెసెంజర్‌లోకెళ్లి వెబ్ కెమెరాలను ఆన్ చేశారు. అటు వైపు వాళ్లు ఇటు... ఇటు వైపు వాళ్లు అటు కంప్యూటర్లో కనిపిస్తున్నారు. లగ్నం సమీపించగానే ఇరువైపులా రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. వెబ్

కెమెరాలు- పత్రాలపైన పెళ్లికొడుకు, పెళ్లి... తురు పెట్టే సంతకాలను కళ్లకు కట్టినట్టు ...ర్డ్ డిస్క్‌లో రికార్డు చేశాయి. తర్వాత సాక్షి సంత... కార్యక్రమం అయిపోయింది. అయితే అనిల్ ...టలక్ష్మిని చూపించేటప్పుడు మాత్రం తగు ...త్తలు తీసుకున్నాడు. ఇంటర్నెట్‌లో సుబ్బారా... వెంకటలక్ష్మిల పెళ్లి న్యాయబద్ధంగా జరి...యింది.

వెంకటలక్ష్మి వీసాకు అవసరమయ్యే డ... మెంట్లు పంపించాడు సుబ్బారావు. ఎప్పుడెప్పుడు వెంకటలక్ష్మిని చూద్దామా అని ఉవ్విళ్లూరి...న్నాడతడు. రెండు వారాల్లో వెంకటలక్ష్మి టికెట్స్ కన్‌ఫం అయిపోయాయి. వెంకట...క్ష్మి అమెరికాకు బయలుదేరింది. అనిల్ వెంకట...క్కి ధైర్యం చెప్పి విమానమెక్కించాడు.

★ ★ ★

**పాలగ్లాసు పాపాం...!**

**పాలగ్లాసుతో పాపాయిలా కనిపిస్తున్న ట...ా 'నిన్నే పెళ్లాడతా' అన్నది తెలుగులో నాగార్జునతో. ...ప్పుడు హుస్సేన్‌గారి ఆర్ట్ ఫిలిం 'మీనాక్షి'లో నటించ...తోంది. అందులో ఏమంటుందో ప్రేక్షకులు ఊహించు...వలసిందే ఈ స్టిల్ చూసి!**

-గీ... శ్రీనివాస్

న్యూయార్క్‌లో సుబ్బారావు తన స్నేహితులను తీసుకుని ఎయిర్‌పోర్టుకి వెళ్లాడు వెంకటలక్ష్మిని రిసీవ్ చేసుకోవడానికి. విమానం దిగి వస్తున్న ప్రతీ అమ్మాయినీ చూస్తున్నాడు. వెంకటలక్ష్మి మాత్రం కనబడ్డంలేదు. కారణం ఏమై వుంటుంది? అని సుబ్బారావుతో పాటు మిత్రులూ టెన్షన్ ఫీలయ్యారు.

''ఒరేయ్ సుబ్బారావు! ఫ్లయిట్‌లో ఇంకెవరూ ఉన్నట్టు లేదు. అందరూ వచ్చేశారు. ఇప్పుడేం చేద్దాం'' అన్నాడు ద్వారకనాథ్.

పొట్టిగా, నల్లగా, లావుగా వుండే ఒకమ్మాయి సంప్రదాయబద్ధంగా పట్టుచీర కట్టుకుని సుబ్బారావు దగ్గరకొచ్చి-

''అబ్బ! మీరిక్కడున్నారా? ఎయిర్‌పోర్టుకు ఎవరూ రాలేదేమోనని కంగారుపడ్డాను. ఎలా వున్నారండీ?'' అని సిగ్గుపడుతూ పలకరించింది.

సుబ్బారావు ఎవరీ అమ్మాయి? అన్నట్టుగా ఆశ్చర్యంగా చూశాడు.


''ఏంటండీ నన్ను గుర్తుపట్టలేదా? నేనండీ మీ వెంకటలక్ష్మిని'' అంది మెలికలు తిరిగిపోతూ.

ఇప్పుడు ఆశ్చర్యపోవడం అందరి వంతయింది.

జీన్స్ ప్యాంట్‌తో, షార్ట్‌టాప్‌తో, కళ్లకు గాగుల్స్, లూజ్‌గా వదలిపెట్టిన జుట్టుతో, తెల్లగా, పొడవుగా స్టయిల్‌గా విమానం దిగి వస్తుందనుకున్న వెంకటలక్ష్మిని ఇలా నల్లగా, పొట్టిగా, చీరలో... చూసి జీర్ణించుకోలేకపోయాడు సుబ్బారావు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ టవర్లు కూలిపోయినట్టు సుబ్బారావు కుప్పకూలిపోయాడు. మిత్రులంతా సుబ్బారావును పట్టుకుని లేపి కారులో ఎక్కించి వెంకటలక్ష్మిని వెంటపెట్టుకుని సుబ్బారావు అపార్ట్‌మెంట్ చేరుకున్నారు.

సుబ్బారావు మిత్రుల భార్యలు కలిసి శోభనం గదిని అలంకరించారు. వెంకటలక్ష్మిని సింగారించారు.

శోభనం గదిలోకెళ్లనని సుబ్బారావు మొరాయించి కూర్చున్నాడు.



''సుబ్బారావు! పెళ్లంటే నూరేళ్లపంట. అటు...వంటి పెళ్లిని కూడా ఇంటర్నెట్ ద్వారా చేసుకోవాలనుకోవడం చాలా పొరపాటు. ప్రత్యక్షంగా కళ్లతో చూసి, విచారించి చేసుకున్న పెళ్లిళ్లలోనే ఎన్నో ఇబ్బందులెదురవుతున్నాయి. కంప్యూటర్లు మానవాళికి ఎంత ఉపకారం చేస్తాయో అంత అపకారం చేస్తాయి. ఇంటర్నెట్‌లు ఎంత సహాయపడతాయో అంత మోసం చేస్తాయి. సైబర్ నేరాలు ఇంతింత కాదయా అన్నట్టు నీకు తెలియందేముంది? ఒక రకంగా నువ్వు అదృష్టవంతుడివే. అమ్మాయి మోడర్న్‌గా లేకున్నా, గొప్ప అందగత్తె కాకపోయినా అణకువగా, సంసారపక్షంగా వుంది. బాగా చదువుకుంది, పైగా నీ స్నేహితుడి చెల్లెలు. ఇంతకన్నా ఒక అమ్మాయికి నీ భార్య అయ్యేందుకు తగిన క్వాలిఫికేషన్‌లు ఏముంటాయి? అలాకాదు గీదు అన్నావో అమెరికా చట్టాలు నీకు తెలిసిందేగా? మోసం కింద నిన్ను జైలుపాల్జేస్తారు. ఎందుకొచ్చిన పీకులాట, చక్కగా కాపురం చేసుకోక'' అన్నాడు సోమశేఖర్.

చట్టం, జైలు అనేసరికి సుబ్బారావుకు గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టు గుడ్లు మిటకరించాడు.

''అవున్రోయ్ తేడా వచ్చిందో ఈ అమెరికాలో నిన్ను ఆ దేవుడు కూడా కాపాడలేడు. అప్పుడే మా ఆడాళ్లు వెంకటలక్ష్మి మంచితనాన్ని, మాటతీరును తెగ పొగిడేస్తున్నారు. మీరిద్దరూ 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అని కితాబు ఇస్తున్నారు. మొత్తానికి నీకు పెళ్లాం ఏమోగానీ, కొంటె బావమరిది దొరికినందుకు సంతోషించు'' అన్నాడు శీను.

సుబ్బారావు కాస్త మెత్తబడ్డాడు.

''సరే ఏం చేస్తాం! మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్'' అంటూ శోభనం గదివైపు నడిచాడు.

''అవునా! మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ ఇంటర్నెట్ అని అనుకున్నాంలే'' అంటూ మిత్రులంతా ఘొల్లున నవ్వారు.

శోభనం గదిలో వెంకటలక్ష్మి లోపలికొస్తున్న సుబ్బారావును చూసి ముసిముసిగా నవ్వుకుంది.